## వాగేశ్వరిలో 'టాస్క్' వర్క్‌షాప్

తిమ్మాపూర్, డిసెంబర్ 14: మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీస్ అనే అంశంపై బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడు రోజుల వర్క్ షాప్ ప్రారంభించారు. విద్యార్థులు సొంతంగా వెబ్‌సైట్లు సృష్టించి నైపుణ్యం పెంపొందించుకోవాలని కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. టాస్క్ సీనియర్ ట్రైనర్ సిరి చందన విద్యార్థులకు ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీస్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్‌వోడీ చంద్రమౌళి, శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

REAL ESTATE

★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316690

CHANGE OF NAME

★I, VALA SAGAR RAO alias VIDYASAGAR RAO, R/o. 4-2-77, Annapurna Colony, Post NTPC, Jyothinagar, Ramagundam, Peddapalli-505 215. Changed My Name as "VALA SAGAR RAO".
NT-324464

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# మిగిలింది 15 రోజులే

- ముంచుకొస్తున్న స్కాలర్ షిప్ అప్లై గడువు
- ఇప్పటివరకు సగం మంది దరఖాస్తు చేయలే
- పట్టించుకోని విద్యాసంస్థల యాజమాన్యాలు
- నోటీసులు జారీ చేసినా కానరాని స్పందన
- అధికారులు సీరియస్

కరీంనగర్ కలెక్టరేట్, డిసెంబర్ 14: ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, స్టేషనరీ సామగ్రి కోసం తల్లిదండ్రులపై ఆధారపడకుండా రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ప్రతి ఏటా ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా విద్యా సంవత్సరం ఆరంభమైన అనంతరం ఆగస్టు చివరి వారం నుంచి అక్టోబర్ చివరి వారం వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు కూడా ఇస్తోంది. ఈసారి డిసెంబర్ చివరి వారం వరకు అవకాశం కల్పించింది. అయితే, అధికారులు ప్రచారలోపం, విద్యాసంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యం వెరసి, ఏటేటా వీటికి దరఖాస్తులు తగ్గుతున్నాయి. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు కూడా మురిగిపోయి తిరిగి వెనక్కి వెళ్తున్నా, దరఖాస్తులు చేసుకోవడంపై కనీస అవగాహన కల్పించాలనే ఆలోచన కూడా లేనట్లు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా ఉపకార వేతనాలు, రీయింబర్స్‌మెంట్ పొందేందుకు 2023–24 విద్యాసంవత్సరానికి దఖాస్తులు చేసుకోవాలని ఆయా సంక్షేమ శాఖలు సూచించాయి. ఈ ఏడాది డిసెంబర్ 31వరకు అవకాశం కల్పిస్తూ, ప్రకటన కూడా విడుదల చేసింది. అయినా, ఇప్పటివరకు సగం మంది కూడా దరఖాస్తులు రాలేదని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. మూడు సంక్షేమ శాఖల నుంచి కొత్తగా ఉన్నత చదువులు చదువుతున్న వారిలో కేవలం 7,200 మంది మాత్రమే ఇప్పటి వరకు అప్లై చేసుకున్నట్లు సమాచారం. మిగతా విద్యార్థులను అప్లై చేసుకునేలా చైతన్యపర్చడంలో నిర్లక్ష్యం కనబరుస్తున్న ఆయా విభాగాల సంక్షేమ శాఖల బాధ్యులపై ఉన్నతాధికారులు ఛీవాట్ల పర్వానికి దిగినట్లు తెలుస్తోంది. దీంతో, బెదిరిపోయిన సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులు రాని కళాశాలల యాజమాన్యాలకు నోటీసులు కూడా జారీ చేశారు. అయినా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాలేదని, ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

**మరో 15 రోజులే గడువు**

గత విద్యా సంవత్సరం కూడా ఇదే పరిస్థితి నెలకొనగా, మూడుసార్లు దరఖాస్తుల గడువు పొడిగించారు. ఆ పరిస్థితి తిరిగి ఈసారి రాకూడదనే భావనతో ప్రభుత్వం ముందుగానే దరఖాస్తులు కోరినా, విద్యార్థులు, విద్యా సంస్థల యజమానులు నిర్లక్ష్యంగా ఉండడం పట్ల అధికారులు సీరియస్ అవుతున్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన విద్యా సంస్థలు పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తుండడంపై దరఖాస్తు చేయడంలో జాప్యం నెలకొంటుందనే ఆరోపణ అధికారవర్గాల నుంచి వస్తోంది. మరో పక్షం రోజులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉండగా, ముగింపు సమయంలో ఆన్‌లైన్ కోసం పరుగులు తీసి, హైరానా పడడం కంటే ఇప్పుడే దరఖాస్తు చేసుకోవడం మేలని సంక్షేమ శాఖల అధికారులు సూచిస్తున్నారు.

# ప్రాణం తీసిన భూతగాదాలు

- యువకుడి దారుణ హత్య
- చిన్నాన్న కొడుకుపై గొడ్డలితో దాడి
- తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో ఘటన


రాకేశ్ (ఫైల్)

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 14 : భూతగాదాలు ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొన్నాయి. తంగళ్లపల్లి మండలం నర్సింహుపల్లెలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. సొంత చిన్నాన్న కొడుకునే గొడ్డలితో దాడిచేసి చంపిన ఘటన గ్రామంలో విషాదం నింపింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహుపల్లెకు చెందిన ద్యాగ కనుకయ్య–ఎల్లవ్వకు కూతుళ్లు లత, రవళి, కొడుకు రాకేశ్(24) ఉన్నారు. కూతుళ్లకు పెళ్లిళ్లు జరుగుగా, కొడుకు రాకేశ్ ఇంటర్ వరకు చదివి, వ్యవసాయ పనులు చూసుకుంటున్నాడు. కనకయ్య పొలం పక్కనే తన సోదరుడు కొడుకు ద్యాగ తిరుపతి కౌలుకుతీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. వీరికి కొన్నిరోజులు గా భూతగాదాలు జరుగుతున్నాయి. కనకయ్య పొలానికి తిరుపతి కౌలుకు తీసుకున్న పొలంలోంచి నీటి పైపులు వేశారు. ఈ విషయంలో గొడవ జరుగుతున్నది. గురువారం పొలానికి నీళ్లు పెట్టేందుకు కనకయ్య కొడుకు రాకేశ్ చేరుకున్నాడు. రాకేశ్ నీటి పైపులు వేస్తుండగా అప్పటికే అక్కడే ఉన్న ద్యాగ తిరుపతి గొడ్డలితో రాకేశ్ తలపై దాడిచేసి పరారయ్యాడు. స్థానికులు గమనించి రాకేశ్‌ను దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రాకేశ్ మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఘటనా స్థలానికి ఎస్ఐ వెంకటేశ్వర్లు చేరుకుని విచారణ చేస్తున్నారు. రాకేశ్ తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా భూతగాదాల కారణంగా యువకుడి హత్య గ్రామంలో భయాందోళనకు గురిచేసింది.

**పథకం ప్రకారమే హత్య?**

నర్సింహుపల్లెలో భూతగాదాల కారణంగా ద్యాగ రాకేశ్‌ను ద్యాగ తిరుపతి పథకం ప్రకారమే హత్య చేసినట్లు తెలుస్తున్నది. భూతగదాలు, పాతకక్షలు దృష్టిలో పెట్టుకున్న తిరుపతి రాకేశ్‌ను ఎలాగైనా చంపాలనే పథకం పన్నినట్లు సమాచారం. ఈక్రమంలో గురువారం పొలానికి నీళ్లు పెట్టేందుకు వస్తాడని తెలుసుకుని, ముందుగానే తిరుపతి వెళ్లాడని, రాకేశ్ నీళ్ల కోసం పైపులు వేస్తుండగా హఠాత్తుగా తిరుపతి వెనుక నుంచి వచ్చి గొడ్డలితో దాడిచేసి పరారయ్యాడని తెలుస్తోంది.

# అద్దెకు వ్యవసాయ యంత్రాలు

- తక్కువ ధరలో రైతులకు పనిముట్లు
- పెగడపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు


పెగడపల్లి: రైతులకు అద్దెకు ఇచ్చేందుకు కొనుగోలు చేసిన వరి నాటు యంత్రం


పెగడపల్లి: మండల సమైక్య ఆధ్వర్యంలో రైతులకు అద్దెకు ఇచ్చేందుకు తీసుకువచ్చిన వ్యవసాయ యంత్రం

పెగడపల్లి, డిసెంబర్ 14: మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలను తక్కువ ధరకు అద్దెకు ఇవ్వనున్నట్లు మండల సమైక్య సభ్యులు తెలిపారు. వీటితో రైతులకు తక్కువ పెట్టుబడితో వ్యవసాయ పనుల్లో ఎక్కువ ప్రయోజనం చేకూరడంతో పాటు సమయం కూడా ఆదా కానున్నట్లు వివరించారు. మండలంలోని రాములపల్లిలో పెగడపల్లి మండల జ్యోతి సమైక్య ఆధ్వర్యంలో నూతనంగా కస్టమర్ హైరింగ్ సెంటర్ (వ్యవసాయ పరికరాలు, యంత్రాల అద్దె కేంద్రం)ను ఏర్పాటు చేశారు. పెగడపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో ₹8.20 లక్షల ఖర్చుతో వరి నాటు యంత్రం కొనుగోలు చేసినట్లు మండల సమైక్య సభ్యులు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి కూలీల అవసరం లేకుండా, సుమారు ₹4వేల ఖర్చుతో ఎకరం పొలంలో వరి నాటు వేయవచ్చని తెలిపారు. దీంతో కూలీల ఖర్చు చాలా తక్కువవుతుందని వివరించారు. అలాగే మరో ₹లక్ష ఖర్చుతో రెండు తైవాన్ స్ప్రేయర్లు, రెండు డ్రమ్ సీడర్లు, ఒక గడ్డి కటింగ్ యంత్రం, పంట చేలల్లో కోతులు, పక్షులు, అడవి పందుల బెడదను నివారించేందుకు గానూ నాలుగు కార్బేట్ గన్నులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. వీటిని రైతులకు తక్కువ ధరలో అద్దెకు ఇవ్వనున్నట్లు మండల సమైక్య సభ్యులు పేర్కొన్నారు. వీటి ద్వారా వచ్చే అద్దె వల్ల ఖర్చులు పోనూ, మండల సమైక్యకు కొంత మేర ఆదాయం సమకూరనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతిలో సాగు చేసి రైతులు ప్రయోజనం పొందాలని కోరారు. వివరాలకు 9908590200 (రాము)ను సంప్రదించాలని వారు కోరారు.

**రైతుల సౌకర్యార్థమే ఏర్పాటు**



జ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో రైతుల సౌకర్యార్థం ఈ కస్టమర్ హైరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ యంత్రాలు కొనుగోలు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నందున, వారికి ఉపయోగకరంగా ఉండేందుకు గానూ వీటిని తక్కువ ధరలో వారికి అద్దెకు ఇవ్వనున్నాం. ముఖ్యంగా వరి నాటు యంత్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కూలీల ఇబ్బందుల నేపథ్యంలో దీని ద్వారా చాలా తేలిక పద్ధతిలో వరి నాటు వేసుకోవచ్చు. అలాగే ఖర్చు కూడా కూలీల కన్నా తక్కువవుతుంది. మండల రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

-డి.సమత, సెర్ప్ ఏపీఎం (పెగడపల్లి మండలం)

# టీ తాగేందుకు వెళ్లి మృత్యుఒడికి

- రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం దాటుతూ రైలు ఢీకొని ఇద్దరి మృతి
- రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 14: రైల్వే క్యాంటీన్లకు నీళ్ల బాటిళ్లు సరఫరా చేసే ఇద్దరు వ్యక్తులు స్టేషన్‌లో టీ తాగేందుకు వెళ్లి అవతలి ప్లాట్‌ఫాంకు నడుచుకుంటూ వెళ్లి, తిరిగొస్తూ రైలు కింద పడి మృతిచెందిన ఘటన పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో జరిగింది. మంచిర్యాల రైల్వే ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణంలోని మూన్ ట్రేడర్స్ థమ్సప్ గోదాంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన మహ్మమద్ యాకుబ్ (45), పెద్ద బొంకూర్‌కు చెంది నడిగొట్టు రాజు(53) రోజువారీ కూలీ పనిచేస్తారు. రైల్వేస్టేషన్‌లోని క్యాంటీన్లలో వాటర్ బాటిల్స్ సరఫరా చేస్తుంటారు. ఎప్పటిలాగే ఇద్దరూ వాటర్ బాటిల్స్ తీసుకొని పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం వద్ద ఉన్న క్యాంటీన్లలో బాటిల్స్ వేశారు. అయితే రెండో నంబర్ ప్లాట్‌ఫాం వద్ద టీ తాగేందుకు ఫ్లైఓవర్‌ను కాదని పట్టాలమీదుగా నడుచుకుంటూ వెళ్లారు. తిరిగి మళ్లీ నడుచుకుంటూ వస్తుండగా న్యూ ఢిల్లీ నుచి సికింద్రాబాద్‌కు వెళ్లే తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఒక్కసారిగా దూసుకురావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇద్దరి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, ఇద్దరి మృతితో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది. మంచిర్యాల రైల్వే ఎస్ఐ టీ సుధాకర్ పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో మృతదేహాలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 23 నుంచి ఎల్ఎల్‌బీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 14 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో డిసెంబర్ 23వ తేదీ నుంచి 5వ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు డిసెంబర్ 30వ తేదీ వరకు ఉంటాయన్నారు. పరీక్షల కోసం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్‌ను పరీక్ష కేంద్రంగా కేటాయించినట్లు ఆయన వివరించారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు


వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ తిరుపతిగౌడ్

జ్యోతినగర్, డిసెంబర్ 14: రామగుండంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ పదోతరగతి విద్యార్థులు కషఫ్, జుబియాకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు లభించింది. సాక్షర్‌భారత్ గత జూలైలో లండన్ వేదికగా దేశవ్యాప్తంగా లైవ్ వెబినార్ ద్వారా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో వీరు ప్రతిభ చూపారు. విజేతలకు పోస్టు ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలను పంపించారు. ఈ మేరకు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ బంధారపు యాదగిరిగౌడ్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాల నుంచి 300కు పైగా విద్యార్థులు పాల్గొనగా తెలంగాణ నుంచి వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు లభించిన ఆరుగురిలో తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఉండడం గర్వంగా ఉన్నదన్నారు. ఇక్కడ పాఠశాల హెచ్‌ఎం నోయల్ జోసెఫ్, ఇన్‌చార్జి ఆశాలత, ఉపాధ్యాయులు ఉన్నారు.